# సినిమా కథ

"చాలా గొప్పవాళ్ళతో స్నేహం అయిందిరా"

చెబుతున్నాడు కామేశం.

"గొప్పంటే డబ్బా'—మనిషా?" ఊరుకోక అడిగాను.

"రెండూరా! మనతో స్నేహం అంటే తెలియనిదేముంది? ఏమంటావ్?"

"అవున్లే!" అన్నాను నిజంగా అది నాకు తెలియనిదే. అది నాకు తెలిసినట్లు ఒప్పుకుంటే వాడికి తృప్తి నన్ను నమ్మించగలిగానని వాడి కనిపిస్తే చాలు. నేను "అవున్లే!" అనేసరికి కామేశానికి ఏనుగు బలం వచ్చినట్టుంది నే నెప్పుడో తప్ప వాడు చెప్పే విషయాలన్నీ సర్వసామాన్యంగా వ్యతిరేకించను. అట్లాంటివాళ్ళని హింసపెట్టడం దేనికని ఊరుకుంటుంటాను. అదే సుబ్బారావు ఐతే వాడిని మాటమాటికి ఏడిపించాలని చూస్తాడు ధీరోదాత్తుడు కామేశం. వాడి విషయం జ్ఞాపకం వచ్చినప్పుడల్లా ఈ సినీమా కథలు, వాడు చెప్పే వాటికన్న ఏం గొప్ప అనిపిస్తూంటుంది.

అయితే ఈ పై సంభాషణ మా ఇద్దరికీ - మా వూరు వెళ్ళే రోడ్డు మీద సైకిలు తొక్కుతూ కామేశం, వెనక కూర్చున్న నాకు మధ్య జరిగింది. ఇద్దరం - బోర్డు స్కూల్లో చదువునుంచి మిడిల్ స్కూలు ఫస్టు ఫారం వరకూ స్నేహాన్ని పెంచుకున్నాం. తరవాత వేరు వేరు స్కూళ్ళలో వాడూ నేనూ చదవడం, వాడు అదనపు సంవత్సరాలు ఒక్కొక్క క్లాసుకు బాకీ పడడం, నేను నిరాఘాటంగా పురోగమించి పూర్తిగా ఏ బాకీ లేకుండా చేసికోవడం జరిగాయి. తర్వాత ఎప్పుడో నాకు సరిగా తెలీదు, స్కూలు ఫైనలు అయిందనిపించాడు కామేశం.

కారుకోసం ఎదురుచూస్తున్నా. ఇంకా గంటదాకా కూర్చోవాలి. ఇంతలో హఠాత్తుగా నాపాలిట 'ఆపద్బాంధవుని' లా కామేశం సైకిలుతో నాకెదుట సాక్షాత్కరించి "వెనక్కాల కూచో, తీసికొని పోతా" అన్నాడు. మనసులో, అభినందించుకొంటూ [illegible] వాడు నన్నెక్కించుకొని సైకిలు తొక్కాలనే జాలిచేత కాక, వాడు చెప్పబోయే విషయాలను నిర్బంధంగా వినితీరాలి గనక, (వాడు ఏదో ఒకటి చెబుతాడని నే నెరుగుదును) చెప్పే కామేశంకంటె వినే నాకు ఎక్కువ ఓపిక కావాలి కనక, ఇద్దరం 'టిఫెను' తిని జేబులో సిగరెట్లు దట్టించుకుని సైకి లెక్కాం.

మా ఇద్దరి మధ్యా మౌనాన్ని భరించలేను. పోట్లాటైనా భరించగలను. అయితే మాట్లాడుకునే విషయాలు నా ప్రత్యేకాభిరుచికి సరిపోయేవైతే తప్ప, వాటిల్లో ఎంత గొప్పతనం, హాస్యం ఉన్నా ఆనందించలేను. నవ్వలేను. భరించలేను. అసహ్యించుకుంటూ. వాంతి చేసికొంటూ. పూర్తిగా అభూత కల్పనలవైనా, అధివాస్తవిక విషయాలవైనా ఆనందంగా ఓర్చుకోగలనుగాని మధ్యరకమైనవి భరించడం నావల్ల కాదు.

'ఎలాగా!' అనుకుంటూండగానే ప్రారంభించాడు కామేశం. వాడేం చెప్పినా ఈ స్థితిలో వినాలి. ఎదుర్కొని వాడిని నేనేమీ బాధపెట్ట దల్చుకోలేదు. దానివల్ల నాపట్ల వాడి గౌరవం నిలబడుతుంది. నన్ను మోసం చేస్తే వాడి పాపం వాడిదే! తప్పదు. వినాలి. సైకిలు వెనకాల కూర్చోబెట్టుకొని వాడు నన్ను మోస్తున్నాడు. చురుగ్గా తొక్కుతున్నాడు కామేశం. చెట్లు అడ్డు ఉన్నచోట తప్ప సూర్యుడు నాకళ్లలో మెరుస్తున్నాడు. ఎండని భరిస్తున్నాను. ఎండలో కామేశంధోరణి ప్రారంభమైంది. వాడు చెప్పే విషయాన్ని అసలు నేను కదపలేదు. వాడే, ఏదో సంగతిలోంచి తను చెప్పదల్చుకున్నది నాకు చెబుతున్నట్టున్నాడు. వింటున్నాను. చెప్పేవి, నమ్ముతున్నట్లు, హర్షిస్తున్నట్లు, ఆనందిస్తున్నట్లు నటిస్తున్నాను అవసరమైనప్పుడల్లా. అలా చేయడం ఎంత [illegible]!

"సంగతేమిటి?" అని నేను వాడిని అడగలేదు.

"మొన్న మనవూరు నా స్నేహితులిద్దరు వచ్చారురా! ఒక్కరోజే వున్నారు. నిన్న ఉదయం బస్సుకు వెళ్ళిపోయారు. బస్సు స్టాండ్ దాకా వాళ్లని సాగనంపాను. నేను వాళ్లని సాగనంపడం వెంకటేశ్వర్లు, ఆనందరావూ చూసి, వాళ్లు వెళ్లాక నన్ను 'ఆ వచ్చినవాళ్ళతో నీకు స్నేహం ఎక్కడ అయింద'ని అడిగారు. అంతంత డబ్బున్న వాళ్లతో 'మనకి' స్నేహం కావడం, వాళ్లకి ఏదో గొప్పగా కనిపించిందిరా! నువ్వు చూడలేదు గాని వాళ్ళని,-నువ్వుంటే పరిచయం చేద్దును మరి - ఏం దర్జారా! గదిలోంచి వీధిగుమ్మంలో అడుగు పెట్టేటప్పుడు ఒరకం జోడు. వీధిగుమ్మంలోంచి వీధిలోకి ఇంకో టనుకో! రెండు మూడు రకాల జోళ్లు తొడిగారురా."

అదో పెద్ద ఘనకార్యమా! ఘనమైన విషయంగా కామేశం దాన్ని తీసికొన్నాడనిపించగానే నా కెంతో చిన్నతనం అయింది. "అదో పెద్ద లెక్కేమిటి? అదేమంత గొప్ప కాదురా" అందామనుకున్నా. కాని నే నెందుకు వాడికి ఆవిషయంలో కనిపించిన గొప్పతనాన్ని ఉత్కృష్టతని హీనం చెయ్యాలి అట్లా అనిఅమాంతం వాడిని ఎందుకు సిగ్గుతో ఏడిపించాలి? వాడిని బాధించడంలో నాకేం చెప్పుకోదగ్గంత ఆనందం రాదు. పైగా వాడా విషయాన్నే గొప్ప చేసి చెబుతుంటేనే, సిగ్గుతో చచ్చాను. చెప్పుకోవాల్సివస్తే నా విషయం చెప్పుకోవాలి. నా కాలేజీ చదువు రోజుల్లో నాకు మాత్రం 5 జతల జోళ్లు లేవేమిటి? ఖరీదైన బూట్లు వుండేవి మరి! ఇన్ని వున్నా నేను అప్పుడప్పుడు బాత్ రూమ్ శాండిల్సు వేసికొని 'నైట్ డ్రస్'తోనే కాలేజీకి వెళ్లేవాడిని. నవ్వడానికిగాని పేర్లుపెట్టి పిలవడానికిగాని ఏ ఒక్క స్టూడెంటూ ధైర్యం చేయలేకపోయేవాడు. అందరి 'డ్రెస్' మీదా వ్యాఖ్యానించి వేళాకోళం చేసే మా 'ప్రాక్టికల్ డిమాన్‌స్ట్రేటర్' నన్ను ఒక్క ముక్కయినా అనలేకపోయేవాడు.

చెప్పుకోగలిగితే అసలు నాదీ గొప్పే! కామేశం స్నేహితుల్లాంటివాళ్ళు సవాలక్ష మంది వున్నారు. అందులో గొప్ప ఏం అఘోరించింది? అనుకుని - ఆ స్నేహితుల గొప్ప ఏమిటో 'టెస్టు' చేసే వుద్దేశంతో అడిగాను.

"అయితే అందులో ఏ ఒక్కడూ నీకు ఉద్యోగమే వేయించలేదురా?"

"నథవది. ఉద్యోగంకోసం వాళ్ళని దేవురించాలేమిటి? నాకు ఉద్యోగం చేయాలని లేకగాని, చేసేటట్లయితే హాయిగా రైల్వేలోనే ఉద్యోగంవస్తుంది - క్రితం సంవత్సరం నేను ఇంటిదగ్గరనుంచి పోయానూ..." అని ఆగిపోయాడు. నా నుంచి "అవును. పోయావు"-అని నాచేత అనిపించుకుని దాంతో తను చెప్పదల్చుకున్న విషయానికి 'ఎఫెక్టు' తెచ్చుకొని ముందుకు సాగిపోదల్చుకున్నాడు.

"అవును జ్ఞాపకంవుంది" అని పూర్తిగా నేను అన్నానో, ఇంకా అంటున్నానో అందుకున్నాడు—

"ఆ పోయినప్పుడు చాలామంది రైల్వే గుమాస్తాలు, గార్డులు చెకింగ్ ఇనస్పెక్టర్లు, స్టేషన్‌మాష్టర్లతో - స్నేహం అయింది. కావాలంటే వాళ్ళే ఎక్కడో అక్కడ వేయించగలరు!" అన్నాడు కామేశం.

ఉద్యోగం, అందులో రైల్వేఉద్యోగం అంత తేలికగా వచ్చే మాటైతే అంతకంటె ఇంకేం కావాలి! వాడి మాటల ధోరణిని బట్టి రైల్వేలో ఉద్యోగం దొరకడం చాలా తేలిక అన్నట్లు నాకు అర్థమైంది. అది రావడంలో ఏమీ కష్టంలేదనికూడా వాడి మాటల ధోరణినిబట్టి తెలిసింది. అయినా స్వతంత్రం వచ్చాక రైల్వే ఉద్యోగాలు అంత తేలిక అయిపోయినాయి కాబోసు!-

అయినా నాకు వాటినిగురించి ఏమీ తెలియనప్పుడు, నేను వాడి మాటే కాదు, మరొకడి ఎవడిమాటైనా నమ్మి సరిపెట్టుకోవాలి కదా! అయినా అంత చిన్న విషయంలో



"ఆ సంగతి నాకు తెలియదేమిట్రా! అబద్ధాలు, కోతలు, స్వతహా రావాలిగాని నేర్చుకుంటే వచ్చేవికావు"

# ★ సినిమా కథ ★

అబద్ధం ఆడడంగానీ, కోత కోయాల్సిన అవసరంగానీ వుంటుందనుకోను వాడికి. నాదగ్గర, కొన్నైమాత్రం వాడికేం వస్తుంది? ఉద్యోగం వచ్చిందా - సంపాయించు కుంటాడు. నాకేం కావాలి? "ఈ ఉద్యోగాలు దొరకడమే చాలా కష్టమని" దరఖాస్తు పెట్టినవాళ్ళు చెప్పగా నేను నెల్లాళ్ళ క్రితమే విన్నాను. బహుశః నెల్లాళ్ళ క్రితానికీ ఇప్పటికీ ఏమైనా మారిందేమో! ఏం చెప్పగలం!—

"ఐతే నీకు ఉద్యోగం సిద్ధంగానే వుందన్నమాట - 'వర్రీ' అవవలసిన బాధే లేదురా హాయిగా!" అన్నాను గొంతుకలో తృప్తిని ప్రకటిస్తూ—


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధి అంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేరాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W


"లేకపోతే టిక్కట్టు లేకుండానే ఎల్లా తిరిగాను - అంతమంది 'ఫ్రెండ్సు' లేకుండా? ఎక్కడా మనని అడిగినవాడే లేకపోయే డనుకో?"

"అహాఁ!" అన్నాను. కామేశాన్ని టిక్కట్టులేకుండా ప్రయాణం చేయనిచ్చిన ఆ రైల్వే ఉద్యోగుల గొప్ప ఉదారత్వాన్ని వీలైనంతవరకూ ఊహించుకొన్నాను. తన్ని తరిమే మిగిలిన ఉద్యోగస్థులకన్న, కామేశాన్ని ఏ చిక్కూ లేకుండా చిత్రంగా ప్రయాణం చేయించడంలో సహాయపడిన ఉద్యోగస్థులు వాడికోసమే జన్మించినట్లు వాడి మాటలవల్ల చక్కగా విశదమౌతుం దాయె. అట్లాంటప్పుడు వాడి ఒళ్ళు ఎంత హూనం అయింది, ఎన్నిసార్లు తన్ని స్టేషన్లలో దింపేశారు అనే విషయాలను ఆలోచించాల్సిన అవసరమే లేదుకదా! అయినా అప్పటికి నమ్మడంకన్న నాకు వేరే శరణ్యం లేదు. "చావు దెబ్బలు తిన్నానురా" అని వాడు ఒకవేళ చెప్పినా జాలి దల్చవలసిన వాడిని నేనేకదా! ఇట్లాంటి దుర్భర సమయాల్లో ఏ జన్మనో చేసికుంటే నేగాని ఇలాటి గర్వకారణమైన గొప్ప స్నేహితులు అందరికీ లభ్యపడడం అసంభవం.

"చెప్పాల్సివస్తే నేను రాజమండ్రీలో చదువుతుండగా వుండే స్నేహితుల్ని గురించే చెప్పాలి. నువ్వెరగవుకాని..'లైఫ్' అంటే అక్కడిదే 'లైఫ్' అనుకో. ఏం హాయి, ఏం జల్సా...చెబితే నమ్మవు గాని..." అంటున్నాడు. విషయం మార్చాడు కామేశం.

నాకు ఒళ్లు మండింది. ఇందాకటినుంచీ వాడేవేవో చెబుతుంటే 'ఊఁ'కొట్టి నమ్ముతున్న వాడిని, ఆ క్షణంనుంచి ఇక నమ్మలానో నమ్మనో అనే సందేహం వాడికి ఎందుకు కలగాలో నాకు అర్థంకాలేదు. నేనంటే అంత అపనమ్మకమైతే ఎట్లా? తను చెప్పబోయేవి ఎట్లాంటివైనా అవి ముందుగా ఎదటివాడు నమ్ముతానని హామీ ఇస్తేనేగాని ఈ చెప్పేవాళ్లకి చెప్ప బుద్ధిగలగదు కాబోసు. మనం ఇచ్చినా ఇవ్వకపోయినా వాళ్లు నిర్బంధంగా మన హామీని పుచ్చుకుని గాని ప్రారంభించరు. 'వెనక ఇట్లా చేసేవాణ్ణి - అట్లా చేసేవాణ్ణి' అనే గొప్పలు మన ముఖమ్మీదే జ్ఞాపకం తెచ్చుకుంటూ మనగౌరవాన్ని పొందాలని చూస్తారు. నేను నమ్మకపోతే మాత్రం కామేశానికేం పోయింది? ఎవటి వాడు గొప్పలు చెబుతుంటే వినాల్సిన గతి పట్టిన వాడి స్థితి ఎంతశోచనీయం!

> చాలా కాలం తర్వాత మామయ్య వచ్చాడు. కుర్రాణ్ణి చూసి తల్లితో అన్నాడు: "అచ్చంగా తల్లి కళ్లేసుమా!
>
> తల్లి; "అచ్చంగా తండ్రి ముక్కే" అని కలిపింది.
>
> వీరిద్దరిని విన్న కుర్రాడు; అచ్చంగా అన్నయ్య బట్టలే సుమా" అని తన అక్కను వెళ్ళబోసు కున్నాడు.
>
> —శ్రీ పుండలీక విశ్వేశ్వరరావు,
> మద్రాసు.

"నీసంగతి నాకు తెలియదే మిత్రా! అబద్ధాలూ, కోతలూ - చేతనవాలిగాని అవి నేర్చుకుంటే వచ్చేవికావు. నేర్చుకున్నవి అవసరానికి పనికి రాకుండా పోతాయి" అన్నాను.

వాడు కుదుటపడ్డాడు. నేను నమ్మనేమో అనే భయంవాడికి పోయింది. ఇక ఇతరవిషయా లేవైనావుంటే అందులో వాడు నేను నమ్మేటట్లు చూసుకోవ జాగ్రత్తపడాలి.

చరమదశకి వచ్చేసిన సిగరెట్ పారేయకుండా, జేబులోంచి మరో సిగరెట్ తీసి దాంతో ముట్టించుకొని రెండు బలమైన దమ్ములు లాగాను. సిగరెట్ కాలుస్తూండడంచేతే వాడి కబుర్లు వినగలుగుతున్నానా లేదా అనే విషయం అప్రస్తుతం కదా! నన్ను కూర్చోబెట్టుకొని కూడా, ఎదురుగాలిలో, మంచివేగంగా తొక్కుతున్నాడు కామేశం. ఇంతలో మమ్మల్ని దూసుకొని ఒక బస్సు రూమెఖాల్ని ఇంత దుమ్ముకొట్టిపోయింది.

"వీళ్ళకి కారు నడపడం చాతకాదురా" అన్నాడు కామేశం. ఇంత కీమాట్లాడేది కామేశమేనా! అన్నంత ఆశ్చర్యం కలిగింది అది విన్నాక.

"ఆ డ్రైవరు బాగా నడుపుతాడు నాకు తెలుసు. అతనికి చాతకాదంటావేమిత్రా! నేనే ఒప్పుకోను!" ప్రతిఘటించాను. నన్ను బొత్తిగా లోకువచేసి మాట్లాడుతున్నాడా అనిపించింది. అయినా వీడికి కారు నడపడాన్ని గురించి ఏం తెలుసు ననుకున్నాను.

"అబ్బే! ఈడ్రైవరుకి కాదురా!" అని సర్దుకున్నాడు. ప్రతిఘటించినప్పుడు,

నేను నిరూపించేదాకా వదులుతానో, లేదో అని కామేశానికి భయమో! ఏమో! కారు ఇంజను (డైనమో)కి, స్టీరింగ్ కి సంబంధించిన విషయాలమీద నాలుగు మాటలు మాట్లాడి తనకు కారు 'మెకానిజమ్' తెలుసుననే విషయం సూచనప్రాయంగా నాకు తెలుపుకున్నాడు.

"రాజమండ్రీలో చదివేప్పుడు మా క్లాస్‌మేట్ ఒకడుండేవాడులే. బాగా డబ్బున్నవాడు. వాడికి కారు డ్రైవింగ్ వచ్చు. వాళ్ళ కారుతోనే నెల్లాళ్ళలో డ్రైవింగ్ వచ్చేసిందిరా నాకు. కారునడపడం గగనం కాదు." అన్నాడు నిర్లక్ష్యంగా, తనకదో పెద్ద విషయం కాదన్నట్టు.

నాకు చెడ్డభయంపుట్టింది. ఎంత దారుణం! ఎప్పుడూ కామేశం తనకి కారు నడపడం వచ్చునన్న సంగతి చెప్పలేదు. వాడు నడపగలడనే విషయం ఎవరూ నాతో సరదాగా కూడ ఎప్పుడూ అనలేదు.

నడపగలడా? అనుమానం.

కోస్తున్నాడా?

అయినా ఏం గొప్ప?

కారు నడపడం ఎందుకో గొప్ప!

అందులో ఈనాడు కారు స్వంతంగా నడుపుకోవడం నాగరికతకు ఒక చిహ్నంగా గుర్తించుతున్నారాయె! నాకు రానంతలో వాడికీ నడపడం రాదని అనుకోవడం, ఏంన్యాయం?" నువ్వు చెప్పేది నమ్ముతున్నాను. సుమా!" అని హామీకూడా ఇచ్చాను, ఇంతకుముందే.

"ఎప్పుడూ చెప్పావే కాదురా!" అన్నాను. ఇంతకాలంనుంచీ ఆ విషయం నాదగ్గర దాచడంవల్ల వాడెంతో నష్టపోయినట్లు అనిపించేటట్లుగా మాట్లాడాను. ఎందుకో నమ్మకం కలగటంలేదు.

"సమయం వచ్చింది కనక చెప్పానురా! కారునడపడం నాకో లెక్క కాదు. బస్సు 'డ్రైవ్' చేయడమే ఎలాగైనా కష్టం"—

నేనేం మాట్లాడలేదు. వాడి వెనకన అట్లా కూర్చుని పక్కకి పరిగెత్తే పొలాల్లోకి చూస్తున్నాను. వీలైనంతవరకూ పరధ్యానం నటిస్తున్నాను. కాని వాడిమాటలు వీలైనంత స్పష్టంగా వినబడుతూనే వున్నాయి నాకు.

"ఒకసారి ఓ చిన్న చిత్రమైన 'ఇన్సిడెంట్' జరిగింది. నీ కెప్పుడూ ఇదివరకు చెప్పలేదు. ఏమైందనుకున్నావ్! ఓ రోజున - నేను రాజమండ్రిలో చదివేప్పుడేలే - సాయంత్రం రోడ్డుప్రక్కన నిలబడి ఫ్రెండ్సుతో మాట్లాడుతున్నాను. కాలేజీలో బి. ఏ. చదువుతోంది ఓ అమ్మాయి. చాలా అందమైందిలే...'

అప్పుడే, ప్రారంభించేశాడు కథ. 'అరిపిడుగా!' అనుకున్నాను. ప్రారంభించేడో లేదో, అప్పుడే అమ్మాయి, అందులో చదువుకున్న అమ్మాయి వచ్చేసింది కథలో. కామేశానికి కథ చెప్పే ప్రజ్ఞలేదు. ఆ అమ్మాయిని ఎంతసేపో దాచిదాచి చెప్పాలి దక్కగా. "అందమైందిలే" అని కూడా చెప్పేశాడు. ఇంకేముంది, వాడు చెప్పదల్చుకున్న దప్పుడే అయిపోయిందన్నమాట. 'నమ్మకం' మీదే ప్రపంచం నడవడం జరుగుతూంది. గనక, ఆ అమ్మాయిని నేను చూడలేదు గనక, ఆపిల్ల అందమైందంటే నేను నమ్మి తీరాలి. ఆడపిల్లలను గురించి చెప్పేటప్పుడు ముందుగా 'అందం' గురించి తరవాత 'వయస్సు' చెబితేగాని కథలు చదవరు. 'పాడుకథ' అని పేజీలు తిప్పేస్తారు. మగవాడికి అందం విషయంలో ప్రాముఖ్యత కనిపించదు. అందంతో మగవాడికి చాలా తక్కువపని వుంది కాబోసు.

"ఆ అమ్మాయి రోజూ స్వంతంగా కారు డ్రైవ్ చేసికొంటూ కాలేజీకి ఎళ్ళి వస్తూంటుంది. ఆ కారు నాకు బాగా జ్ఞాపకం. మావైపు ఆ కారు వస్తూంటే అంతా అటువైపు తిరిగిచూశాం. మాకు ఓ ఇరవైగజాల దూరంలో ఆకారు నెమ్మదిగా ఆగిపోయింది...ఒక్కసారి ఇటు నీ సిగరెట్ ఇయ్యి. అంటించుకుంటా!" అన్నాడు కథను మరింత రసబంధురం చేయదలిచేందుకు వాడు సిగరెట్ వలిగించుకోబోతున్నాడు. బాగుంది. నా కాలుతున్న సిగరెట్ వాడికిచ్చాను.

నన్నెందుకో అనుమానం పీడిస్తోంది. నేనెన్నో 'ఫేంటసీస్' బాగా నమ్మగలిగేట్లు వ్రాశాను. అధివాస్తవికమైన కథలూ వ్రాశాను. నిత్యజీవితాన్ని చిత్రించేకథల్లో అసహజాల్నీ, అసందర్భాలనీ మాత్రం నేనెప్పుడూ చిత్రించలేదు. విదేశీ నాగరికత, దేశంలో ఎంత పెచ్చరిలిపోతున్నా, ఆంధ్రదేశంలో, ముఖ్యంగా రాజమండ్రీ, కాకినాడ నగరాల్లో, మిగిలిన ప్రదేశాలకన్న చాలా తక్కువే. నే నెరిగున్నంతలో ఆ రెండుచోట్లా కాలేజీలకి స్వంతంగా ఆడపిల్లలు కారుడ్రైవ్ చేసికొంటూ రావడం చూడలేదు. వినలేదు. కాకినాడలో ఆ సంఘటన జరిగిందన్నా నేను నమ్మగలను. రాజమండ్రీలో జరిగిందంటే ఆవూళ్లోవాళ్ళే పోట్లాటకొస్తారు.

"అంత, కారు డ్రైవ్ చేస్తూ కాలేజీకి వచ్చే అమ్మాయి ఎవర్రా?" అడిగాను ఆశ్చర్యంగా. నా ఆశ్చర్యాన్ని పసిగట్టేడేమో-

"కొన్నాళ్లు ఆ అమ్మాయి మెడ్రాస్‌లో కూడా చదివిందిలే. ఎందుకు కారు ఆపిందా ఆ అమ్మాయి అని మేము అటే చూస్తున్నాం. ఓ పది నిమిషాలకి కారులోంచి దిగి ఏం పాడైందో అని ఇంజను పరీక్షగా చూసింది. కాని కారు కదల్లేదు. చూడగా చూడగా నాకు జాలేసింది. ఏం చెడిపోయిందో సాయం చేద్దామని దగ్గరగా వెళ్లి

"ఏం! ఏం జరిగింది! నడవట్లేదూ" అన్నాను.

"అదే! ఏం పాడైందీ తెలియడంలా! నడవట్లేదు. మీకు ఈ 'మెకానిజమ్' తెలుసునా?" అని అడిగింది నన్ను.

"ఏదో కొంచెంగా నే తెలండి" అని అన్నీ పరీక్షగా చూశాను. ఎక్కడా లోపం కనబడలేదు. చివరకి పెట్రోలు అయిపోయినట్లు చూసి 'పెట్రోలు అయిపోయిందండీ! కారులో వుందా, పోద్దాం!" అన్నాను. ఆ అమ్మాయి పాపం సిగ్గుపడిపోయిందిరా. 'ఇప్పుడెలాగా!' అంది. ఆ అమ్మాయి దగ్గర డబ్బు లేదని తెలిసి 'ఫరవాలేదు లెండి. నాదగ్గర 'మనీ' వుంది అని మాస్నేహితుడిదగ్గర సైకిలు తీసికొని పెట్రోలు కొని పట్టుకొచ్చిపోశాను.

గానకళాబోధిని
గొప్ప సంగీత గ్రంధము. పిన్నలు, పెద్దలకు గవర్నమెంటు పరీక్షలకు వుపయోగపడును.
800 పేజీలుగల పుస్తకము. వెల రు. 10/-
బాలసరస్వతీ బుక్ డిపో కర్నూలు
అడ్వాన్సులేనిదే ఆర్డర్లు పంపకండి

కథా సరిత్సాగరము
సులువైన వచనగ్రంథము
6 భాగములును పూర్తిగా అచ్చైనవి
ఒక్కొక్క భాగము ప్రత్యేకముగా
రు. 2-8-0 పూర్తి సెట్టు రు. 15-0-0
తపాలు చార్జి ప్రత్యేకము రు. 2-0-0
వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్
4. మల్లికేశ్వర గుడిసందు, లింగశెట్టివీధి, మదరాసు-1

కుష్ఠు ★ బొల్లి
దగ్గరా మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

# ★ సినిమా కథ ★

'థాంక్స్. ఈ కారులో మా ఇంటికి రండి. మీ మనీ ఇచ్చేస్తాను' అంది.

'మరేం ఫరవాలేదు. డబ్బెక్కడికి పోతుంది. మళ్ళీ కనిపించినప్పుడు ఇవ్వచ్చులెండి' అన్నాను.

'అలా కాదు. పోనీ మా ఇల్లయినా చూద్దురుగాని' అంది. "నాకు వెళ్ళాలనే వుంది. అలా బెట్టు చేయక పోతే గొప్పగా వుండదు చూడు." అన్నాడు కామేశం.

ఆ కథలో కామేశం తన పాత్ర గొప్పగా పోషించినందుకు నేను చాలా గర్వపడ్డాను. అట్లాంటి విలువైన సమయాల్లోనే మనిషి (పాత్ర) గొప్పతనం బైటపడుతుంది.

"అయితే ఏం చేశావేమిటి?" కథ త్వరలో ముగిసిపోతే బాగుండు ననిపించింది. అందుకే వాడు ఒక్క ముక్కలో తేల్చిచెప్పగలడేమోనని చూశాను. ఆ అమ్మాయికి, అందులో అందమైన అమ్మాయికి వచ్చిన కష్టం సమయంలోనే కామేశానికి తటస్థపడడం, అందులోనూ, వాడి జేబులో అందుకోసమే, అన్నటు సిద్ధంగా డబ్బు వుండడం - అన్నీ కలిసివచ్చాయి. అది వాడి అదృష్టం కాకపోతే మరేమిటి? మరోసారి ఎప్పుడైనా వాడి కట్లాంటి 'చాన్సు' దొరికినా సమయానికి జేబులో డబ్బులేకపోతే ఎంత చిన్నతనం 'ఫీల్' కావలసివచ్చును ఈ ధీరోదాత్తుడు. ఆ ధీర లలిత ఆ సమయంలో ఎంత గాయపడి కామేశం సహాయాన్ని అంగీకరించిందో! ఆలోచించుకుంటున్నాను.

"నన్ను డ్రైవ్ చెయ్యమని వెనకసీట్లోకి వెళ్ళికూర్చుందిరా! ఇక తప్పలేదనుకో!" అని కామేశం నోట్లో సిగరెట్ అవతల పారేశాడు.

"ఇహనేం! డ్రైవ్ చేశావన్నమాట!" అన్నాను వాడి ఘనకార్యాన్ని ఉగ్గడించే ధోరణిలో. ఎందుకో నాకు నవ్వొస్తోంది. నెమ్మదిగా నవ్వేశాను. వెనక కూర్చోవడం చేత నేను నవ్వినట్లు కామేశానికి తెలియదు.

"మంచి ఛాన్సే కొట్టావురా!" అన్నాను సందేహంతో లోపల బాధపడుతూ.

"ఛాన్సని నెమ్మదిగా అంటావేమిటి! హోరెత్తించేశానురా. గోదావరి స్టేషను వైపున ఉంది వాళ్ళిల్లు. తీసికెళ్ళాను"—

"నీ పక్కసీట్లో కూర్చోక వెనక కూర్చుందేం! ఏమైనా భయమా!" అడిగాను సందేహం తీరక.

"వేళాకోళం చేస్తున్నావేమిట్రా?"

"ఛ! ఛ! అది కాదురా! వెనకెందుకు కూర్చుంది అని అడిగాను. అంతే" అన్నాను వాడినివేళాకోళం చేస్తున్నట్లు అనిపించకుండా వుండేందుకు.

"కాలేజీ స్టూడెంట్సు చూస్తే ఏడిపిస్తారేమో అని భయం చేతేమో!" అన్నాడు. మద్రాస్‌లో కూడ చదివిన ఆ అమ్మాయికి ఎందుకో భయం మరి! ఆడపిల్ల, కాలేజీకి కారు స్వయంగా డ్రైవ్ చేసికొంటూ వస్తే ఏడిపించని స్టూడెంట్సు, ఎవరో డ్రైవ్ చేస్తూండగా పక్కగా కూర్చుంటే ఆ అమ్మాయిని ఎట్లా ఏడిపిస్తారని ఊహించను? పోనీ ఊహిస్తాను. అంతకన్న ఏం చేయను. నిస్సహాయంగా వింటున్నాను. కథ వింటుంటే కళ్ళు తిరుగుతున్నాయి.

"ఇంట్లోకి వెళ్ళాక, కుర్చీలో కూర్చోమని నాకు కాఫీ తెచ్చియిచ్చి—

"ఒక్క అరగంట వెయిట్ చేస్తారా. మా నాన్న క్లబ్‌కు వెళ్ళారుట. 'ఐరన్ సేఫ్' తాళంచెవి ఆయనదగ్గరే వుంది. ఫ్యూన్‌ను పంపిస్తున్నాను' అంది.

'మరేం ఫరవాలేదులెండి' అని కూర్చున్నా - రేడియో పెట్టింది. కాసేపట్లో వాళ్ళ నాన్నగారే వచ్చారు. నా డబ్బు నాకిచ్చి 'ఎప్పుడైనా వస్తుంటేం అబ్బాయ్!" అని చెప్పారు. 'సరే అలాగేనండీ.' అని చెప్పి వచ్చేశాను" అని ఆగిపోయాడు కామేశం.

నాకు అనుమానంతోపాటు ఎందుకో బాధొచ్చింది కమ్ముకొంచి. ఇనప్పెట్టె తాళం చెవులు కూడా ఎక్కడికి వెడితే అక్కడకు ఆయన పట్టికెడతారు కాబోసు. అదేదో చాలా కొత్తగా వినిపించినా, సరిపెట్టుకొని—

"నీ పేరేమిటో అడిగిందా అసలు ఆ అమ్మాయి? మళ్ళీ ఎప్పుడైనా వాళ్ళింటికి వెళ్ళావా. తరవాత ఏమైంది?" ఆ కథ అంత దారుణమైన ట్రాజెడీ అవుతుందనుకోలేదు నేనసలు.

"వెళ్ళకేం! అప్పుడప్పుడు వెళ్ళేవాడిని. కాఫీ యిచ్చి మాట్లాడేది"—

"నువ్వంటే ఇష్టమేనా ఆ అమ్మాయికి." అడిగాను కామేశాన్ని.

దాంట్లో "నీమీద ప్రేమ వుందా" అని నా అభిప్రాయం.

"ఇష్టం గనకే లాస్టియర్ ఒక్కర్తే ఆ కారుమీద మన వూరు వచ్చి మా ఇంట్లో ఒకరోజు ఉండి వెళ్ళింది" అన్నాడు.

"అహాఁ! అయితే మీ నాన్న వాళ్ళు ఏమీ అడగలేదూ"—

"అడక్కేం. అడిగారు. జరిగిన కథంతా చెప్పాను. ఆ అమ్మాయికీ నాకూ 'ఫ్రెండ్‌షిప్' అన్నాను" అన్నాడు కామేశం.

"ఆ అమ్మాయి ఇప్పుడింకా రాజమండ్రీలోనే వుంటూందా? ఏం చేస్తూంది?"

"లేదురా! వాల్తేరు వెళ్లిపోయారు. ఆ అమ్మాయి అక్కడే ఆనర్సు చదువుతోందిట" అన్నాడు.

చాలా విచారించాను. దురదృష్టవంతుడు కామేశం అనుకున్నాను.

"ఇంతకీ ఆ అమ్మాయి పేరేమిటి? వాళ్ల నాన్నగారి కేం పని?"

ఇంకే విషయం అడిగి, నా బుఱ్ఱ పాడు చేసికో దల్చుకోలేదు. ఇదే ఆఖరు ప్రశ్న అనుకున్నాను.

"వాళ్ళ నాన్నగారికి వాల్తేరు బదిలీ అయిపోయిందట. రైల్వే ఆఫీసులో పని" అన్నాడు ఏమీ జంకకుండా కామేశం. నా మిత్రుడు కామేశం.

అంత ఘోరం వింటానని తెలిసివుంటే ఆ ఒక్క క్షణం నాకు బ్రహ్మచెముడు రప్పించవలసిందని దేవుడిని అర్థించివుందును. ఆ అమ్మాయి పేరు చెప్పాడో లేదో నాకు వినిపించలేదు. అసలు వాడు చెప్పేవుండడు. ఈ కామేశాన్ని ఈ చెవులతో ఎట్లా నమ్మను? ఆ అమ్మాయి తండ్రికి రైల్వే ఆఫీసులో పనా! ఆయన క్లబ్‌కు వెళ్ళాడా? కూడా ఇనప్పెట్టె తాళం తీసికెళ్ళాడా! తాహతులేని, రైల్వే గుమాస్తా, కూతురికి ఎంత ప్రేమ వుంటేమట్టుకు ఒక ఖరీదైన కారు కొని పెట్టగలడా? ఎలా నమ్మను? ఎలా భరించను ఈ అసందర్భాలు?

బుద్ధి వచ్చేలా, మళ్లీ అట్లాంటివి మాట్లాడకుండా వుండేందుకు, కామేశాన్ని గట్టిగా తిడదామనుకున్నాను. ఏదో అందామనుకుంటుండగా నే—

"అంతా ఇదేదో చిత్రంగా అనిపిస్తోందా లేదా నీకు! చెబితే చాలామందికి నమ్మకం కలగదు. నిజమని నమ్మరురా!" అన్నాడు. నేను విన్నందుకు కృతజ్ఞతలు కాబోసు.

"చిత్రంగా, సినీమా కథలా వుందిరా!" అన్నాను. వాడిని అంతకన్న తిట్టడం చాతకాక. అందులోనే, నా కోపాన్నంతా ఇమిడ్చాననిపించింది. నిజానికి ఇట్లాంటి కథల్ని బాగా పొడిగించి, నాలుగైదు మంచి ప్రేమ సీన్లు పెట్టి, ఉన్న అసందర్భాలని తీసివేయకుండా వుంచితే, మనం రోజూ చూసే గొప్ప సినీమా కథలకి మా కామేశం కథ ఏమాత్రం తీసిపోదు అనిపించింది. ఇంతకీ కామేశంగాడు తనకీ ఆ పిల్లకీగల ప్రేమ, విరహం గురించి ఒక్క ముక్కైనా చెప్పలేదు. తన కథకి అట్లాంటి వేమీ ఉన్నట్టే మాట్లాడలేదు వాడు. అబ్బాయీ,

(56-వ పేజీ చూడండి)

# ★ సత్యం పెళ్ళి ★

(17-వ పేజీ తరువాయి)

సరస్వతి కలసి ఒకచోట పుత్తిరాలట. అంతా విడ్డూరం - వేలెడు లేరు - అప్పుడే ప్రేమలు. ఈ రోజుల్లో పిల్లలకు త్వరగా పెళ్ళి చేయాలి నాయనా.'

ఈతి బాధలవల్ల ఎన్నోసార్లు చితికిన ప్రణయానికి జీవం పోసుకుంటూ బ్రతికిందామె. అందుకనే ఆ ప్రణయానుభవంలోని ప్రమాద ప్రమోదాలు చక్కగా తెలుసు. పిల్లలకేం తెలుసు పెద్దల మనసులు - తప్పు లేని తన జీవితంలోని మధురానుభవాన్ని పెద్దకొడుకు కళ్ళకే ప్రదర్శించిన ప్రణయాతిరేక సహాయాన, చిన్న కొడుక్కు కూడ బుద్ధామన్న తహతహా జాస్తి అయింది.

'సత్యానికి యివ్వాళగూడ ఎవరో పిల్లనిస్తామన్నారు.'

సుందరానికి తలపోతల బలంతో అన్న మనవసరమనిపించింది. ఏకాకిగా ఒక సుందరి సమక్షాన గడపగలిగిన జీవిత మతని మనస్సులో స్వరూపం పొందుతోంది.

గగనకుసుమాలన్నీ తన పుష్పవాటికలో సురప్రసూనాలయిన ఈ క్షణంలో ఎవరికయినా సరే ఈ స్వర్గానందాన్ని కాదనగలడా!

'వాడి కిష్టమేనా'

'చిన్నరుంక, వాడిదేముంది.'

గత జీవితంలో తాను ఎన్నడూ కాదనలేని పురుష సంపర్కమూ, తన భర్త ఆప్యాయంగా అంగీకరించి, సేవించిన స్త్రీ సాంగత్యమూ, ఆవిడకు ప్రకృతి నైజాన్ని ప్రస్ఫుటంగా వెల్లడించినయి. తన సంతతికి యింతకంటె వేరే వుద్దేశ్యాలుండటం అసహజమని, ఆ కుర్రకుంకకు తానే ఆలోచించి పెట్టింది. అనుభవజ్ఞులు హర్షించిన ఈ తీర్మానాన్ని, ఈ ఎదిగే తారముందు అంగీకారార్థముంచింది. ముసురుకుంటున్న ప్రణయ మేఘాల వెనుక దాగుడుమూతలాడుకుంటున్న ఆ లక్ష్మీప్రియుడికి ఆలోచనకు వ్యవధి లేకపోయింది. అంగీకారం సునాయాసంగా సూచించాడు.

గత రాత్రి కలిగిన తీయని పులకరింపులతోనే, ఆఫీసులో ప్రవేశించాడు. అంతా రామమూర్తి చుట్టూ చేరి అభినందిస్తున్నారు. రామమూర్తికి ప్రమోషన్ వచ్చింది. తను స్కూల్ ఫైనల్ - రామమూర్తి బి. ఏ. అందుకని తనకు రావలసిన ప్రమోషన్ రామమూర్తికి వచ్చింది.

మర్యాద తెలిగిన మనస్సు అందరితో పాటు రామమూర్తి నభినందింప జేసింది. ప్రపంచం వేసిన ఈ తీవ్రాఘాతానికి తను కారణమూ, దైవమూ!

ఆలోచన తెగేసరికి ఆఫీసు మూసే వేళయింది. యింటికి వెళ్ళేత్రోవలో సుదర్శనం కనిపించి, సిగ్గుపడుతూ చెప్పాడు, తన పెళ్లి నిశ్చయమైందని. అభినందించి గడ్డినవ్వు నవ్వాడు.

ఇంటికి వెళ్లేసరికి తల్లి ఎదురై,

'సత్యానికి పెళ్లి నిశ్చయమైంద'ని సంతోషంగా చెప్పింది.

దూరాన ఆకాశపుటంచును తాకుతున్న గొప్ప మేడను విశాలాకాశంలో తేలియాడే మేఘం కప్పేసింది. అతడి నిటూర్పు వేడిగా గుండెలకు తాకిందిగాని మేఘాన్ని చేరలేకపోయింది.

నెలరోజుల తర్వాత సత్యం పెళ్ళి సుందరితో వైభవంగా జరిగింది. ఇదంతా వింటున్న పాలిని అన్నయ్యను ప్రశ్నించింది.

'ఇదేమిటి! యిందులో కథానాయకుడే లేదేం. అతడు చూసి వరించి పెళ్ళి చేసుకోవద్దూ'

'ఇది కాశీమజిలీకథ కాదే పిల్లా...'

★

---

"బతీవాడాయ్?"- అని ఒక అత్త ఉవాచ—

"సదువుకోన్న మొగాడాయ్-" అని ఒక వదిన పరిహాసం—

"పారపాటైందిలేరా!" అని ఒక మావ సరామర్శ,

ఎలానో అప్పటికప్పుడు, కాసినికాఫీ కాచియిచ్చారు; రెండు గుక్కలుమ్రింగి, ఒక గంట విశ్రాంతి తీసికొని, రాత్రి, పెళ్లైంతర్వాత, మేనమామను బండికట్టమని మళ్ళీ సింగరేణి కాలరీస్ చేరి, ట్రైన్ ఎక్కి ఇల్లుచేరాడు.

ఆనాటినుండి, "పీటలకోలుపు" అన్న మాట చెవినిపడ్డేసరి, గుండె ఝల్లుమని, రెండుచేతులను మూచుకొంటాడు.

★

---

పైక్లాసులోకి వెళ్ళిన కూతురు వాళ్ళ నాన్నను అడిగింది: "నాన్నా! నాకో పుస్తకానికి అట్టవేసి ఇస్తావా?"

తండ్రి: "తీసుకురా తల్లీ అ, ఆలు దిద్దుతున రెండో కూతురడిగిందిలా "నాన్నా నాపలకకూ అట్ట వేసి ఇస్తావ్?" అని.

—శ్రీ పోరంకి ఆనందం, ఆలమూరు

---

# ★ సినిమాకథ ★

(24-వ పేజీ తరువాయి)

అమ్మాయీ కలిశాక, అందులో కారు తిరిగాక, మామూలుగా కథల్లో ప్రే పుట్టకుండా వుండదే! అయితే కాకే కథలో అట్లాంటిది ఎందుకు పుటలేదా పించింది. సిగ్గుపడి ఆ ప్రేమ వివ నాతో వాడు చెప్పకం మానేసివుంటా

వాడి సినీమాకథ ఓపిగ్గా విన్నం నన్ను ఇంటిదాకా దిగబెట్టేడు. నా ఆకథ విన్నందువల్లేమో ముఖ్యంగా చివరని అట్లాంటి ఘోరమైనది వినడం నేమో తల తిరుగుతూ ఇంకా ఇం వచ్చానా లేదా అని అనుమానంపీడించి మనస్సంతా ఏదో పాడైనట్లు అనిపించి

ఇంతల్లో మిత్రుడు సుబ్బారా వచ్చాడు. వాడితో జరిగిన సంగతి తూంటే నాకు చక్కవాంతి అయి దాంతో నా మనస్సులో ఆరాటం కొ తగ్గింది.

"ఎంత పనిచేసిందిరా కామేశం క అన్నాడు సుబ్బారావు. మన శాస్త్రీ రీత్యా కామేశంలాంటి ప్రయోజ ఎందుకు అధికం అవుతారో సుబ్బార వివరించాను.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt, Madi